విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శనివారం 29 నవంబర్ 2025



# ఎన్డీఏ పాలనలో వ్యవసాయ రంగానికి పూర్వ వైభవం

## “రైతన్న మీకోసం” కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, నవంబర్ 28 (అనంత ప్రభ)

చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి పాలనలో వ్యవసాయ రంగానికి పూర్వ వైభవం సిద్ధిస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని టీ వీరాపురం గ్రామంలో శుక్రవారం ఆయన “రైతన్నా..! మీకోసం” కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో వ్యవసాయ కుటుంబాలను పలకరిస్తూ... వ్యవసాయ రంగంలో ప్రభుత్వ సహకారంపై రైతులతో సంప్రదింపులు జరిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలలో రాయదుర్గం నియోజకవర్గంలో ఇప్పటికే 90 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనలో అడుగడుగునా అవస్థలు ఎదుర్కొన్న అన్నదాతల్లో ఈ రోజు ఆనందం వ్యక్తమౌతోందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 2014 నుండి 2019 మధ్య రైతులకు ఇచ్చిన రాయితీలు ఎన్డీఏ కూటమి పాలనలో మళ్ళీ పునరుద్ధరింపబడుతున్నాయని వివరించారు. ఈ ప్రభుత్వం అన్ని విధాల రైతులకు చేదోడువాదోడుగా ఉంటుందని, తమ బతుకులు బాగుపడుతున్నాయనే ప్రగాఢ విశ్వాసం రైతన్నలలో కనిపిస్తోందన్నారు. ఇంత కష్టంలోనూ చంద్రబాబు నాయుడు తమకు ఒక అన్నలాగా, ఒక తండ్రిలాగా చేయి పట్టి నడిపిస్తున్నారనే భావన ప్రతి రైతు కుటుంబంలోనూ వ్యక్తమవుతోందన్నారు. గ్రామంలోని రైతులతో ముఖాముఖి మాట్లాడినప్పుడు.... మంగమ్మ అనే ఒక మహిళ రైతు ఎప్పుడూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండాలని, మళ్ళీ మళ్ళీ ఆయనే గెలవాలని బలంగా కోరుకుంటున్నట్టు చెప్పిందన్నారు. మరో మహిళ రైతు “మీరు ఉన్నారు కదా! మాకేం భయం. మాకు అన్ని అందుతున్నాయని” ధీమా వ్యక్తపరిచిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వమైనా, ఎన్డీఏ కూటమి ప్రభుత్వమైన చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉంటే తమకు మేలు జరుగుతుందనీ వీరంతా విశ్వసిస్తున్నారన్నారు. ఆయన వల్లే రైతులు బాగుపడతారనే భావన అందరిలోనూ వ్యక్తం అవుతుందన్నారు. ఇది ప్రజాప్రతినిధులుగా తమకు ఎంతగానో సంతృప్తినిచ్చే అంశమన్నారు. ప్రభుత్వ అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు రైతులకు దగ్గరగా ఉండాలని సూచించారు. వారికి ఎంత దగ్గరగా ఉంటే..! వారు అంత ఆనందపడతారని తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఒక్కో విడతలో రూ. ఏడు వేలు చొప్పున ఇప్పటివరకు జరిగిన రెండు విడుతల్లో ఒక్కో రైతుకు రూ.14 వేల చొప్పున 42,534 మంది రైతులకు రూ.58 కోట్లు అన్నదాత సుఖీభవ ద్వారా రైతు ఖాతాల్లో జమా చేయడం జరిగిందన్నారు. చెప్పిన ప్రకారం మూడో విడత కూడా ఖచ్చితంగా అందరి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఆ విధంగా కష్టాల్లో లేదా పంట పెట్టుబడులకు ప్రభుత్వం చేదోడు వాదోడుగా ఉందనీ నమ్మకం, భరోసా రైతులకు ప్రభుత్వం ఇచ్చిందన్నారు.

చంద్రబాబు నాయుడు వచ్చిన తర్వాతనే వ్యవసాయం రంగంలో ఆధునిక పద్ధతులు




పాటించడానికి వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. అట్లాగే బిందు సేద్యాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇదే గ్రామానికి చెందిన వంద్రప్పా అనే రైతుకు ఏడు ఎకరాలు ఉంటే రెండు లక్షల రూపాయలు దాకా సబ్సిడీ రూపంలో ఆయనకు వచ్చిందన్నారు. గతంలో ఐదు ఎకరాలకే పరిమితమైన ఈ డ్రిప్ రాయితీని తామందరూ కూడా చంద్రబాబు నాయుడు దగ్గరికి వెళ్లి అనంతపురం జిల్లాకు పది పరికరాలకు విస్తరించాలనీ విన్నవించాలన్నారు. అప్పుడే ఎక్కువ మంది రైతులు వీటిని ఉపయోగించుకుంటారని చెప్పడంతో ఆయన రెండో ఆలోచన చేయకుండా అందుకు అంగీకరించారన్నారు. ఆధునిక వ్యవసాయంపై ఎక్కువ మంది రైతులకు శిక్షణ ఇప్పించడంతో పాటు వాటిని అవలంబించేలా చేయడం వల్ల తక్కువ శ్రమతో అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఏర్పడతుందన్నారు. ఆ రకంగా వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కిస్తూ... లాభదాయకమైన వ్యవసాయం వైపు రైతులను నడిపిస్తూన్నామన్నారు. ప్రకృతి వ్యవసాయంపై దేశంలో ఏ రాష్ట్రము చూపనంత శ్రద్ధ రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వమే చూపిస్తా ఉందన్నారు. ప్రకృతి సేద్యం వైపు ఎక్కువ మంది రైతులను భాగస్వాములు చేయడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధతో పనిచేస్తోందన్నారు.

డిసెంబర్ రెండో వారంలో కనీస మద్దతు ధరపై వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అధికారులందరినీ ఇప్పటినుండే సమయత్వం కావాలని సూచించడం జరిగిందన్నారు. ఒకవేళ రైతులు కోరితే ఇంకా ముందుగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామని కాలవ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, కాటా హనుమంతు రాయుడు, సోము, రాజశేఖర్,విజయ్ కుమార్,గంగాధర్ శెట్టి, సుంకన్న తదితరులు పాల్గొన్నారు

## డిసెంబర్ 10న జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి




ఉరవకొండ, నవంబర్ 28 (అనంత ప్రభ)

డిసెంబర్ 10వ తేదీన అనంతపురంలో లలిత కళాపరిషత్ లో జరుగు సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ

వేడుకలలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లాలో ఈ 100 సంవత్సరాల కాలంలో కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసిన ఆణిముత్యాలు లాంటి కమ్యూనిస్టు యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ 100 సంవత్సరాలలో అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. సిపిఐ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అగ్ర భాగాన నిలిచిందని, ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక న్యాయం కోసం, ఉద్యమిస్తూనే మత ఉన్మధ విధానాలను ఎండగట్టింది అన్నారు. జిల్లాలో లక్షలాది ఎకరాల శివ యజమా భూమి పేదలకు పంచింది అన్నారు. భూస్వాములకు ఎదురొడ్డి పేద ప్రజలకు దాదాపు లక్ష ఎకరాల భూమిని పంచిన ఘనత సిపిఐది అన్నారు. ఉరవకొండ మండలంలో కౌకుంట్ల భూ పోరాటం మరువలేనిది అన్నారు. అంతేకాకుండా సాగునీరు, తాగునీరు సాగునీటి ప్రాజెక్టుల కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై, కృష్ణ జలాలు కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ పార్టీని అనంతపురం జిల్లాలో తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖర్ రెడ్డి బలోపేతం చేశారన్నారు. అనంతర కాలంలో ఐదు కళ్ళు సదాశివన్ వీకే ఆదినారాయణ రెడ్డి జిల్లాలో పేదల కోసం అలుపెరుగని ఎన్నో పోరాటాలను నిర్వహించాలన్నారు. 1948 సంవత్సరంలో సిపిఐ పార్టీ మొదటి జిల్లా మహాసభ ఉరవకొండలో నిర్వహించడం జరిగిందన్నారు. ఉరవకొండ ప్రాంతంలో కూడా రాకెట్ల నారాయణరెడ్డి, చాయపురం రంగన్న, కోటిరెడ్డి లాంటి ఎంతోమంది యోధులు కమ్యూనిస్టు పార్టీ లో చురకైన నాయకులుగా పనిచేసే పేదల పక్షాన నిలబడ్డారన్నారు. ఉరవకొండ నియోజకవర్గం లో దాదాపు 49 మంది కమ్యూనిస్టు ఉద్యమంలో పని చేసిన ఆణిముత్యాల కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కుటుంబాల అందరికీ కూడా డిసెంబర్ 10న జరిగే శతాబ్ది ఉత్సవాల్లో సత్కరించడం జరుగుతుందన్నారు. అనంతపురంలో జరిగే ఈ ఉత్సవాలకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు చెన్నారాయుడు, సుల్తాన్, గన్నే మల్లేష్, పురిడి తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు


## విలేకరుల ముసుగులో ఊసర వెల్లి

- అక్రమాల కోసం విలేకరుల ముసుగు
- ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న తీరు
- నాటి నుండి నేటి వరకు ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్న వైనం
- కాసుల కోసం కకృతి

అనంత, నవంబర్ 28 (అనంత ప్రభ)

అనగనగా ఓ శ్యాల్తి మండలంలోని పల్లెటూరు స్కూల్ లో చదువు పూర్తి చేసుకుని హై స్కూల్ లోకి అడుగు పెట్టాడు పాపం చదువు అబ్బ లేదు,.. కానీ పనిచేయడం చేతకాదు, మరి బతికేది ఎట్టా...? కూడేరు మండలంలో కేంద్రంలో అప్పటికే గ్రామ దేవతలుగా అవతారమెత్తి ప్రభుత్వ ఆఫీస్ కాడ బుబాబు చేసి... పదో పాతిక వసూలు చేసుకునే కొందరు గ్రామదేవతలను ఆదర్శంగా తీసుకున్నాడు. ఇంకేముంది తాను అప్పనంగా సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.

తన విలేకరు అనే వృత్తి ని పావుగా వాడుకున్నాడు. ఒక రాజకీయ పార్టీలో చేరి ముసుగు దందాలు చేయడం మొదలుపెట్టాడు. ఏదో కాలం గడిచింది కానీ.....పెద్దగా వర్కౌట్ కాలేదు. అప్పట్లో ఈయన వార్తలు రాయించుకోవడానికి విలేకరుల వద్దకు వెళ్ల వాడు ఇంకేముంది తాను విలేకరి అయితే బాగా సంపాదించుకోవచ్చు అనుకున్నాడు. అనుకున్నదే తడువుగా ఓ చిన్న పత్రికలో విలేకరిగా చేరాడు. మరి చదువు రాని వాడు వార్తలు రాయడం ఎలా అంటే.. దానికో ప్లాన్ వేశాడు. తనకు తాను గాని విలేకరుల నాయకుడిగా ప్రకటించేసుకున్నాడు. సాయంత్రాని కల్లా విలేకరులంతా రాసుకొచ్చిన స్క్రిప్ట్ ఈయనకి ఇస్తే... ఈయన అందరికీ జిరాక్స్ చేసి పంపుతాడు. ఆ తర్వాత ఒక వార్త కింత అని లెక్క కట్టీ... వసూలు చేసుకుంటాడు.ఈ వ్యవహారం ఇలా ఉండగా ఈమధ్య కాసులకు అలవాటు పడిన సదర విలేకరి తన బాటలో నడిచే మరో కొందరిని విలేకరులుగా చేర్పించి దందాలు చేయడం మొదలుపెట్టాడు. నీతి లేదు,... నియమం లేదు,... నిజాయితీ... వంటబట్టదు. తనకు కావాల్సిందల్లా కాసులే,... ఇతని వ్యవహారం వల్ల కూడేరు మండలంలో చాలామంది ఇబ్బందులు పడుతున్నారు. ఒకరుగా ఇద్దరు కాదు అధికారులు అనధికారులు వ్యాపారులు



చిన్నాచితగా ఉద్యోగస్తులు ముఖ్యంగా ఉపాధ్యాయులు ఈయన బాధితులే,

ఎండకు ఆ గొడుగు ఆయన వ్యవహార శైలి ఎలా ఉందంటే ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల సంకను ఎక్కుతాడు. వారికి భజన చేస్తూ వారి అక్రమాలకు ఊతమిస్తాడు.తద్వారా అంతో ఇంతో ఆమ్యామ్య... పుచ్చుకుంటాడు. విలేకరి అంటే నిజాలు నిర్భయంగా ప్రజల ముందు ఉంచుతూ

సమస్య పరిష్కారం దిశగా ప్రజలను చైతన్యవంతం చేస్తూ వార్తల రాయచ్చు. కానీ...! అలా కాకుండా మండల అధికారులు, అంతా నా బంధువులు.. అంటూ నిజాలకు వ్యతిరేకంగా మీకు అనుకూలంగా వార్తలు రాస్తా అంటూ, బిరసరాలు మొదలుపెట్టారు. బ్లాక్ మైలింగ్ చేస్తూన్నారు. పేదలు నాయకులు, మీకెందుకు డబ్బులు ఇవ్వాలని నిలదీయడంతో వారికి దిక్కు తోచక. ఏం చేయాలోని పాన్ చేశాడు. అయితే సదర నిజాయితీగా నిజాలు నిర్భయంగా రాసే కొందరి పాత్రికేయుల పైనే నీలాపం నిందలు వేస్తూ కట్టుకథలు చేస్తూ వెనక నుండి నడపటం ఆయనకు పరిపాటి,ఈ వ్యవహారంపై కూడేరు మండల ప్రజల్లో అగ్రవేశాల నెలకొన్నాయి. సమస్యల పరిష్కారం చేయాల్సిన విలేకరులులే పేదల కడుపు కొడుతున్నారంటూ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ ముగ్గురు విలేకరుల చట్టం అండతో వ్యవహరించడంతో మండలము తలనొప్పిగా తయారైందిని మండల ప్రజలు వాపోతున్నారు

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో రెండు నెలల పొడిగింపు : జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

అనంతపురము, నవంబర్ 28 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలలు పాటు 01.12.2025 నుండి 31.01.2026 వరకు లేదా నూతన అక్రెడిటేషన్ లు జారీ ప్రక్రియ పూర్తి వరకు ఏది ముందు జరిగితే అప్పటి వరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్ విశ్వనాథన్ ఐఏఎస్ గారు శుక్రవారం నాడు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ప్రస్తుతం నవంబర్ 30, 2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే 01.12.2025 నుండి 31.01.2026 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారు వారి సంస్థలో పని చేయుచున్న జర్నలిస్టుల వివరాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, అనంతపురము



వారి కార్యాలయంలో వీలైనంత తొందరగా అందచేయాలని అనంతపురము జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు

## జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణం నందు శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే గారి 135 వ వర్ధంతి

అనంతపురం, నవంబర్ 28 (అనంత ప్రభ)

శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే గారి 135 వ వర్ధంతి సందర్బంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో, స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్బంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబా పూలే గారు స్త్రీ విద్యకు ప్రాధాన్యత యిచ్చి మహిళా సాధికారకతకై అశేషమైన కృషి చేశారని వారితో పాటు వారి సతీమణి సావిత్రి బా పులే గారిని సైతం సమాజ సేవకు ముందుండి నడిపించారని వారి ఆశయ సాధన దిశగా, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కలెక్టరు శ్రీ ఓ.ఆనంద్ గారు, నగర పాలక సంస్థ మేయరు, డిప్యుటీ మేయర్లు, కార్పొరేటర్లు, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శ్రీ జి. శివ శంకర్ గారు, బిసి సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, వెనుకబడిన తరగతుల సంఘ నాయకులు, జిల్లా ప్రజా పరిషత్ సిబ్బంది మరియు ఇతర పుర ప్రముఖులు హాజరయ్యారు.

## ప్రజా గ్రీవెన్స్ కు వచ్చిన అర్జీలకు తక్షణం పరిష్కారం చూపండి

పుట్టపర్తి, నవంబర్ 28 (అనంత ప్రభ)

నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు.

పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజవర్గ సమస్యలపై ప్రజా గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో తమ బాధ్యతలు నిర్వర్తించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు . ఒక గ్రీవెన్స్ లో ఇచ్చిన అర్జీలు మళ్ళీ అవే అర్జీలు రిపీట్ కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎక్కువుగా గ్రీవెన్స్ లో రెవిన్యూ సమస్యలపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని వీటికి తక్షణం శాశ-



్వత పరిష్కారం చూపాలని రెవిన్యూ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ గ్రీవెన్స్ కు ఎక్కువుగా రెవిన్యూ పరంగా ఆస్తి వివాదాలు , డ్రైనేజ్ సక్రమంగా లేదని ,కొత్త సీసీ రోడ్లు కావాలని నూతన పెన్షన్లు ,పక్కా గృహాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి పలువురు లబ్ధిదారులు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రభుత్వ అధికారులు కొత్త చెరువు ,బుక్క పట్నం, పుట్టపర్తి మండలాల తహశీల్దార్లు , ఎంపిడిఓలు ,ఆర్ డబ్యు ఎస్ ,పంచాయతీరాజ్ , వ్యవసాయ అధికారులు ,ఉద్యానవన ,విద్యుత్తు ,డిపీఓ, డ్వామా , డిఆర్ డీఏ వెలుగు, హౌసింగ్ అధికారులు ,ప్రజా ప్రతినిధులు ,అర్జిదారులు ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

AP 4PG 29 11 2025 SATURDAY qxp_Layout 1 29-11-2025 06:01 AM Page 2



## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, నవంబర్ 28 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో తిప్పారెడ్డిపల్లె గ్రామానికి చెందిన డాక్టర్ ఉమ్మడి జయరాంరెడ్డి కుమారుడు ఉమ్మడి సునీల్ కుమార్ రెడ్డి, ఉమ్మడి రామాంజుల రెడ్డి నూతన గృహప్రవేశం శుభ సందర్భముగా ఆశ్రమంలోని నిరాశ్రయులందరికీ అన్నదానం చేయాలని, ఆశతో వృద్ధులందరికీ స్వీట్లు పంచిపెట్టి భోజనాలు ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ ఆశ్రమంలోని వారు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలని ఏఈ కి వినతి



యాడికి, నవంబర్ 28 (అనంత ప్రభ)

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎం ఆర్ పి ఎస్ మరియు ఎం ఎస్ పి జిల్లా ఇన్‌చార్జ్, జాతీయ నాయకులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ సూచనలతో, అనంతపురం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ సలహా మేరకు యాడికి మండలములోని సొంత స్థలం కలిగిన అర్హత ఉన్న ప్రతి దళిత కుటుంబానికి గృహమంజూరు కల్పించాలని కోరుతూ మండల హౌసింగ్ ఏ ఈ లోకేష్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. వినతిని స్వీకరించిన ఏ ఈ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పి బాలు మాదిగ, మండల గౌరవాధ్యక్షులు వెంగళ శ్రీనివాసులు మాదిగ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల మురళి మాదిగ, నియోజకవర్గ కన్వీనర్ ఆర్. దేవరాజ్ మాదిగ, రాజేష్ మాదిగ, రవికుమార్ మాదిగ, ఎం ఎస్ పి మండల కన్వీనర్ గుర్రప్ప మాదిగ తదితరులు పాల్గొన్నారు

## జ్యోతిరావు పూలే 135 వర్ధంతి సందర్భంగా సిపిఐ చేతి వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు



శింగనమల, నవంబర్ 28 (అనంత ప్రభ)

సిపిఐ చేతి వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135 వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తూ సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయనకు ఇవేనా ఘన నివాళులు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి నాగప్ప రజక వృత్తిదారుల సమాఖ్య నగర కార్యదర్శి వీరాంజి అనంతపురం పాల్గొన్నవారు

## హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ లో సవరణకు ముఖ్యమంత్రికి విన్నవిస్తాం



రాయదుర్గం, నవంబర్ 28 (అనంత ప్రభ)

హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ లో వైసీపీ పాలనలో జరిగిన తప్పుల సవరణకు అనుమతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబును కోరతామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల నుంచి వస్తున్న వినతుల్లో సాంకేతిక సమస్యలతో కూడుకున్నవి ఎక్కువగా ఉన్నాయన్నారు. హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ లో ఐదు ఆరు కుటుంబాలు కలిసి ఒకే కుటుంబం కింద మ్యాప్ కావడం జరిగిందన్నారు. దానివల్ల అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాలను ఆ కుటుంబాలు పొందలేకపోతున్నాయన్నారు. అదే విధంగా చాలా కాలం క్రితమే పెళ్లి చేసుకుని అత్తగారి ఇంటికి వెళ్ళిన ఆడపడుచు వివరాలు ఇంకా పుట్టింటి కుటుంబంలో చూపుతున్నాయన్నారు. ఇలాంటి సాంకేతిక సమస్యలు ప్రభుత్వ పథకాలను ఆయా కుటుంబాలకు దూరం చేస్తున్నాయనీ వివరించారు. హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ లో జరిగిన ఇలాంటి తప్పిదాలను సరిదిద్దగలిగితే ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడానికి వీలవుతుందన్నారు. ఆర్థికేతర సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో, తహసిల్దార్ ఇతర శాఖల అధికారులు పరిష్కరించదగ్గ వాటిని తమ కార్యాలయం నుండి పర్యవేక్షిస్తామన్నారు

## రైతులకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ...



శింగనమల, నవంబర్ 28 (అనంత ప్రభ)

మాజీ మంత్రి సింగనమల సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజ నాథ్... రైతుల పక్షాన పోరాటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది..రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని.. కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించిన..మాజీమంత్రి.శుక్రవారం అనంతపూర్ జిల్లా.. సింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రం మండలం నీలారెడ్డిపల్లి. చెదల గ్రామాల్లో వైయస్సార్సీపి శ్రేణులతో కలిసి అరటి తోటలను ఆయన పరిశీలించారు. అరటి రైతులతో నేరుగా మాట్లాడి పంట నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సీఎం పవన్. మంత్రి నారా లోకేష్ మీరు పైన విమానాల్లో తిరగకుండా ఒక్కసారి భూమి మీదకు వచ్చి. నడుచుకుంటూ నేరుగా రైతుల దగ్గరకు వస్తే. రైతులు బాధలు అర్థమవుతాయని ఆయన వ్యాఖ్యానించారు..

అరటి పంట వేసిన రైతులకు గిట్టుబాటు ధర లేక కొనుగోలుదారులు లేక.. అరటి పండ్లను గొర్రెలకు. ఆవులకుఇస్తున్న పరిస్థితి. ఈరోజు ఈ కూటమి ప్రభుత్వంలో వచ్చిందన్నారు.. అలాగే మొక్కజొన్న పంటను కూడా ధర లేక రోడ్లపైనే వదిలేసే పరిస్థితి అన్నారు..

ఈ కూటమి ప్రభుత్వం వచ్చాక రైతుల పరిస్థితి అధ్వానంగా తయారైంది అన్నారు.

రైతుల పండించిన పంటకు వెంటనే గిట్టుబాటు ధర కల్పించి. ప్రభుత్వమే కొనుగోలు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. లేకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన పోరాటానికి సిద్ధమని ఆయన కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు జెడ్పిటిసి సర్పంచులు. ఎంపీటీసీలు. జడ్పిటిసి. మండల నాయకులు రైతు విభాగ అధ్యక్షులు రైతులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## లిమహిళలపై మరియు బాలికలపై హింసను రూపుమాపాలి



ఆత్మకూరు, నవంబర్ 28 (అనంత ప్రభ)

జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఐఏఎస్ ఆదేశాల మేరకు, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఈ. అరుణ కుమారి ఆధ్వర్యంలో "బేటి బచావో బేటి పడావో " అను నినాదం లో భాగంగా ఆత్మకూర్ కేజీబీవీ నందు విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ముఖ్యంగా అమ్మాయిలకు హింస అంటే ఏమిటి అది కుటుంబ హింసనా లేదా సమాజ హింసనా మరి దానిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఎలాంటి హెల్ప్ లైన్ నెంబర్లను ప్రవేశపెట్టింది దాని ద్వారా అందే సేవలను వివరించడం జరిగింది. (1098,181,100,) అలాగే బాల్య వివాహాలు వాటి నష్టాల గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. కేజీబీవీ లో గల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు 25.11.2025 నుండి డిసెంబర్ 15వ తేదీ వరకు అనంతపురం జిల్లాలో గల అన్ని కేజీబీవీ లలో కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూర్ ఎంఈఓ- 2 రామాంజనేయులు , కేజీబీవీ ఎస్ఓలీమా రోస్, ఓ ఎస్ సి సెంటర్ అడ్మిన్ శాంతామణి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కౌన్సిలర్ సురేష్ కుమార్, ఓ ఎస్ సి కేస్ వర్కర్ దుర్గమ్మ, జిఎంకేఎస్ రేష్మా , అంగన్వాడీ వర్కర్లు మరియు కేజీబీవీ సిబ్బంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## పాల్తూరులో టీడీపీ కార్యకర్తల మధ్య రస్తా వివాదం రభస!



ఉరవకొండ, నవంబర్ 28 (అనంత ప్రభ)

విడపనకల్ మండలం, పాల్తూరు గ్రామంలో ఇరు వర్గాల మధ్య రాస్తా వివాదం నెలకొంది. కాగా ఇరువురు అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు కావడం తో పోలీసులకు తల నొప్పిగా మారింది.

వివాదానికి కారణం గ్రామానికి చెందిన మల్లికార్జున స్వామి ,అతని బంధువులు, ప్రైవేట్ సర్వేయర్ తో కొలిపించి, దౌర్జన్యంగా ప్రభుత్వ రస్తాను ఆక్రమించారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఆక్రమణపై బాధిత వర్గం గ్రీవెన్స్ (ఫిర్యాదు) లో కంప్లైంట్ చేసింది.

అధికారుల విచారణ

ఫిర్యాదు నేపథ్యంలో, పంచాయతీ సెక్రటరీ, సర్వేయర్, పోలీసులు పాల్తూరు గ్రామానికి చేరుకుని, వివాదాస్పద రస్తా స్థలాన్ని పరిశీలించారు. రికార్డులను పరిశీలించగా, ఆ స్థలం ప్రభుత్వ రస్తాగా ఉందని తేలింది. అధికారులు ఆక్రమణదారులైన మల్లికార్జున స్వామిని ఉద్దేశించి, "నువ్వు వెంటనే నాటిన బండలను తీసేయాలి. త్వరలోనే రెవెన్యూ శాఖ అధికారులు వచ్చి పూర్తిస్థాయిలో లెక్కలు తేల్చి, రస్తాను పునరుద్ధరిస్తారు" అని స్పష్టంగా చెప్పినట్లు సమాచారం.

పచ్చ కార్యకర్తల మధ్యనే ఘర్షణ

ఈ వివాదంలో ఆరోపణలు చేసుకుంటున్న రెండు వర్గాలు కూడా అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు కావడంతో, గ్రామంలోని పచ్చ కార్యకర్తల మధ్యనే రాస్తా కోసం రభస చోటుచేసుకుందని స్థానికులు పేర్కొన్నారు. పార్టీకి చెందిన ఇద్దరు కీలక వ్యక్తుల మధ్య జరిగిన ఈ వివాదంపై స్థానిక టీడీపీ నాయకులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి

## భోగాలకట్ట గ్రామంలో ఫ్రైడే డ్రై డే పై అవగాహన కార్యక్రమం







యాడికి, నవంబర్ 28 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయలచెరువు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరాజన్, డాక్టర్ అప్పయ్య మార్గదర్శకత్వంలో తాడిపత్రి మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు శుక్రవారం భోగాలకట్ట గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ప్రతి వారం శుక్రవారం ఇంటి పరిసరాల్లోని నీటి తొట్లను శుభ్రపరచి ఒక గంటపాటు ఆరబెట్టి తిరిగి నీరు నింపుకోవాలని సూచించారు. అలాగే నీటితొట్ల వద్ద పరిశుభ్రత లేనిచోట మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల ముప్పు పెరుగుతుందని అధికారులు తెలిపారు. గ్రామంలోని లక్ష్మీదేవి (బోదకాలు పేషెంట్) ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన అధికారులు, ఆమె కాలును పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. 104 అంబులెన్స్ ద్వారా వచ్చిన రోగులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. భోగాలకట్ట గ్రామంలో వివిధ నీటి తొట్లను పరిశీలించిన అధికారులు, వాటిలో ఉన్న లార్వాను తొలగించారు. అనంతరం రాయలచెరువు పీహెచ్సీ ల్యాబ్‌ను రికార్డులను తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు పరిశీలించారు. గ్రామంలో జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి డెంగ్యూ, మలేరియా, చికన్‌గునియా, టైఫాయిడ్ వంటి రక్తపరీక్షలు తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేల్ సూపర్వైజర్ షబ్బీర్ అహ్మద్, ఏఎన్ఎం శివగంగా, ఆశ కార్యకర్త వసంత, 104 సిబ్బంది అనిల్, బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాగట్టు వెంకట రమణప్ప 127 వ జయంతిని వేడుకలు.



ఉరవకొండ, నవంబర్ 28 (అనంత ప్రభ)

ఉరవకొండ గాంధీ హరిజన హాస్టల్ ప్రాంగణమునందు వెంకటరమణప్ప జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకులు హరి గోపాల్ చర్మకారుల రాష్ట్ర కార్యదర్శి రమేష్ గ ముఖ్య అతిథులుగా శుక్రవారం హాజరయ్యారు. అయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనందరాజు, మీనుగ గోపాల్ మాట్లాడుతూ 1933 వ సంవత్సరం నుండి హరిజనుల ఉద్ధరణ కోసం గ్రామ గ్రామాలు తిరిగి గాంధీ హరిజన హాస్టల్ ఏర్పాటు చేసి పేద ప్రజలకు విద్యను అందిస్తూ వారి జీవితాలు మెరుగుపరచుకొని సామాజికంగా అభివృద్ధి కావాలని కలలు కన్నా గొప్ప మహనీయుడు గట్టు వెంకటరమణప్ప ఆయన జయంతిని ఆయన చరిత్రను భావితరాల తెలియజేస్తూ ఆయన ఆశయ సాధనలో నడుస్తామని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమానికి గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులైన జంపు వన్నూరప్ప, మాజీ సీడీపీఓ రామాంజినమ్మ మీనుగ రామాంజనేయులు,లత్తవరం చంద్రశేఖర్, పోలేరు కోనాపురం ఎర్రిస్వామి, పెద్ద ముష్టూరు రామకృష్ణ, ధనుంజయ,చిన్న ముస్తురు ఎర్రిస్వామి,మోపిడి వన్నూరు స్వామి, ఆమిద్యాల నారాయణస్వామి, గణేష్,మోపిడి ప్రసాదు కొత్తకోట వీరప్ప,హాతురు సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమ పనులు ప్రారంభోత్సవం



- పి. కొత్తపల్లిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాని
- ముఖ్య అతిథులుగా హాజరవుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

ఆత్మకూరు, నవంబర్ 28 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం ఆత్మకూరు గ్రామపంచాయతీ పి.కొత్తపల్లి గ్రామము నందు 29-11-2025 తేదీ శనివారం రోజున మధ్యాహ్నం 1-00 గంటకు స్థానికశాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ప్రభుత్వ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు హాజరై కళ్యాణదుర్గం అనంతపురం మెయిన్ రోడ్డు నుంచి గ్రామంలోకి ఏర్పాటు చేసిన బిటి రోడ్డు మరియు గ్రామంలో పూర్తిచేసిన సిమెంట్ రోడ్లను త్రాగునీటి జలశుద్ధి కేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతున్నది. కావున ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మండలంలోని సీనియర్ నాయకులు మాజీ కన్వీనర్లు క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇన్చార్జులు బూత్ కన్వీనర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు పార్టీ వివిధ అనుబంధ కమిటీ సభ్యులు, మహిళా నాయకులు యువత క్రియాశీలక కార్యకర్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాను.

## శ్రీ. జ్యోతి రావు పూలె 135వర్ధంతి ఘనంగా నివాళి తెలుగుదేశం నాయకులు. కామ్మూరు నాగరాజు



అనంతపురము, నవంబర్ 28 (అనంత ప్రభ)

అనంతపురం ఈ రోజు శ్రీ మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి సందర్భంగా అనంతపురం నగరం లోని జిల్లా ప్రజా పరిషత్ ప్రాంగణం నందు ఉన్న శ్రీ మహాత్మ జ్యోతిబాపూలే గారి విగ్రహానికి వివిధ ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి పుష్పాంజలి ఘటించిన టీడీపీ నాయకులు కమ్మూరు నాగరాజు.మరియు తెలుగుదేశం అభిమానం సంఘాల నాయకులు భారీ ఎత్తున పాలుగోన్నారు.

## 29న కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన బ్యాంకర్లతో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశం



పుట్టపర్తి, నవంబర్ 28 (అనంత ప్రభ)

జిల్లా అభివృద్ధిపై కలెక్టర్ అధ్యక్షతన బ్యాంకర్లతో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరుకానున్నారు. పుట్టపర్తి కలెక్టరేట్లో జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు , బ్యాంకర్లతో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి హాజరుకానున్నారు

## శ్రీ మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి జరుపుకున్న కమ్మూరు టిడిపి నాయకుడు నాగరాజు



ఉరవకొండ, నవంబర్ 28 (అనంత ప్రభ)

శుక్రవారం శ్రీ మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి సందర్భంగా అనంతపురం నగరం లోని జిల్లా ప్రజా పరిషత్ ప్రాంగణం నందు ఉన్న శ్రీ మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి వివిధ ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి పుష్పాంజలి ఘటించిన టీడీపీ నాయకులు కమ్మూరు నాగరాజు.

## ఫ్రైడే డ్రై డే కార్యక్రమం.



ఉరవకొండ, నవంబర్ 28 (అనంత ప్రభ)

వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల గ్రామంలో ఎంపీడీవో శివాజీ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు సీజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ డిఎల్డిఓ శ్రీమతి పి, విజయలక్ష్మి మేడం ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి సుదర్శన్ గ్రామ సచివాలయ సిబ్బంది , వైద్యానికిఉ రవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి సుదర్శన్ గ్రామ సచివాలయ సిబ్బంది మరియు వైద్యా ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశ ఆరోగ్య కార్యకర్తలు సంయుక్తంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనకొండ్ల పురవీధులలో రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన జాతీయ కీటక జనత వ్యాధుల నియంత్రణ కార్యక్రమ కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు అభ్ ట్ ద్రావణాన్ని మలేరియా వర్కర్ల చేత మురికి కాలువలలో పిచికారి చేయించారు అలాగే మలాథింగ్ డబ్ల్యు డిపి మందును ఇండ్లలో పిచ్చికారి చేయించారు కొనకొండ్ల హెల్త్ అసిస్టెంట్ బి నాగరాజు ,కే సంపత్ కుమార్ ,జిఎస్ ఎఎన్ఎమ్ పద్మావతి, లక్ష్మీకాంతమ్మ లక్ష్మీకాంతమ్మ మరియు శ్రావణి కొనకొండ్ల గ్రామసర్పంచ్ శ్రీమతి ఇందిరమ్మ ,గ్రామ పెద్దలు లాలప్ప ,కొనకొండ్ల గ్రామ సచివాలయ సిబ్బంది బిల్ కలెక్టర్ కొండయ్య , పాల్గొని ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు

## ధర్మవరంలో ఈవీఎంల గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

ధర్మవరం, నవంబర్ 28 (అనంత ప్రభ)

ధర్మవరం మార్కెట్ యార్డు నందు ఉన్న ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు.

ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం నెల వారి తనిఖీల్లో భాగంగా.. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు.

ఈ సందర్భంగా గోడౌన్ వద్ద సీసీ కెమెరా వ్యవస్థ, ఫైర్ సేఫ్టీ, 24 గంటల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

### పూలే కు నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు



ఉరవకొండ, నవంబర్ 28 (అనంత ప్రభ)

మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి.కేశవరెడ్డి, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రాగమునుపే దేశంలో నిరక్షరాస్యతను నిర్మూలించి సామాజిక చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నించిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని, కొనియాడారు. సమాజంలో సమానత్వం, విద్య, మహిళా సాధికారత, అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. స్వాతంత్ర్యం రాకమునుపే జ్యోతిరావు పూలే వాడవాడల విద్యాలయాలను ఏర్పాటు చేసి సమాజాన్ని చైతన్య పరచారని ఆయన ఇచ్చిన స్ఫూర్తి, ఆశయాలతో ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని కోరారు. సాంఘిక స్పృహతో జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి తాడిత పీడిత వర్గాలకు విద్యను అందించారని ఎందరో మహనీయులు జ్యోతిరావు పూలే చూపిన బాటలో నడిచి భారత దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే తీసుకువచ్చిన సంఘ సంస్కరణల వల్లే నేడు భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడేలా దూసుకుపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నారాయుడు, పార్టీ సీనియర్ నాయకులు గన్నే మల్లేష్, పురిడి తిప్పయ్య, వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు

## ధర్మవరం నియోజకవర్గం చిగిచెర్లలో ఘనంగా రాష్ట్రస్థాయి జూడో పోటీలు ప్రారంభం

ధర్మవరం, నవంబర్ 28 (అనంత ప్రభ)

69వ ఆంధ్రప్రదేశ్ ఎస్ జి ఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూడో ఛాంపియన్‌షిప్ (2025-26) కు చిగిచెర్ల ప్రభుత్వ %్గా%. హై స్కూల్ వేదికగా శుక్రవారం నాడు అండర్-14 మరియు అండర్-19 విభాగాలకు చెందిన బాల, బాలికల రాష్ట్రస్థాయి జూడో పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

నవంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ రాష్ట్రస్థాయి పోటీలను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గారు ముఖ్యఅతిథిగా హాజరై అధికారికంగా ఆరంభించారు.

ఈ సందర్భంగా హరీష్ బాబు గారు మాట్లాడుతూ "సత్యకుమార్ యాదవ్ గారి నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగడానికి కావాల్సిన అన్ని అవకాశాలు, సమృద్ధిగా వసతులు కల్పించడమే మా లక్ష్యం. క్రీడాకారులకు ఏ విధమైన సహాయం కావాలన్నా ధర్మవరం ఎన్డి ఏ కార్యాలయం ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. అలాగే క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కోసం రాష్ట్రారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు అందించిన లక్ష రూపాయలను హరీష్ బాబు నిర్వహులకు బహూకరించారు.



పోటీల నిర్వహణలో సాయిసత్యసాయి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కీలక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన వందలాది మంది యువ క్రీడాకారులు జూడో విభాగంలో తమ ప్రతిభను నిరూపించుకునేందుకు పాల్గొంటున్నారు.

అత్యుత్తమ ఆటతీరు కనబరిచిన విజేతలకు చివరి రోజున మెడల్స్, సర్టిఫికేట్లు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మహబూబ్ భాష, ఎంపీడీవో సాయి మనోహర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, మాజీ జెడ్పీ చైర్మెన్ ఓబిరెడ్డి, పాఠశాల హెడ్ మాస్టర్ తిమ్మారెడ్డి, స్టేట్ అబ్జర్వర్ జయ సింహా, జిల్లా స్కూలు గేమ్స్ కార్యదర్శుల శ్రీనివాసులు, లక్ష్మీ నారాయణ, సుహాసిని, తదితరులు పాల్గొన్నారు

## టిడిపి కార్యాలయంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావ్ పూలే వర్ధంతి



రాయదుర్గం, నవంబర్ 28 (అనంత ప్రభ)

సమాజంలో ఆర్థిక, సామాజిక అసమానతలను రూపుమాపడానికి కృషిచేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావ్ పూలేఅని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిరావు పూలే

తమ జీవితాన్ని సమాజ సేవకు అర్పించడమే కాకుండా తన భార్య సావిత్రిబాయ్ పూలేకు బాలిక విద్యపై శిక్షణ ఇప్పించి ఆమె ద్వారా బాలికా విద్యను ప్రోత్సహింప చేశారన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ఆయా కుటుంబాలు ఆర్థికంగా వృద్ధిలోకి రావడానికి పి ఫోర్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలతో ముందుకు వెళుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని కాలవ విజ్ఞప్తి చేశారు.

## మట్కా బీటర్ అరెస్ట్ రూ.27,450 స్వాధీనం

ఉరవకొండ, నవంబర్ 28 (అనంత ప్రభ)

ఉరవకొండ పోలీస్ సర్కిల్ పరిధిలోని చిన్న ముస్తూర్ గ్రామం వద్ద మట్కా రాస్తున్న వడ్డే శ్రీనివాసులు అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 27 వేల నాలుగు యాభై రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఉరవకొండ సిఐ మహానంది తెలిపారు. అలాగే ఉ రవకొండ పట్టణంలోని సి వి వి నగర్ లో మట్కా రాస్తున్న నారాయణప్ప అరెస్ట్ చేయడం జరిగింది అన్నారు. మట్కా చీటీలు సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.




## సిపిఐ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం

రాయదుర్గం, నవంబర్ 28 (అనంత ప్రభ)

రాయదుర్గం నియోజకవర్గ కమ్యూనిస్టు పార్టీ సమితి జనరల్ బాడీ సమావేశం పట్టణ కార్యదర్శి రవికుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి మాట్లాడుతూ రాబోయే మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నందున పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు సర్పంచులుగా, మున్సిపాలిటీ కౌన్సిలర్లుగా పోటీ చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా నీటి సమస్య, డ్రైనేజీ, వీధిలైట్లు సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ శ్రేణులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, గతంలో ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలలో సూపర్ సిక్స్ లో భాగంగా ఆడ బిడ్డ నిధి ద్వారా 19 ఏళ్ల నుండి 49 ఏళ్ల మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని,నిరుద్యోగ భృతి పతకం ద్వారా రూ.3000 ఇస్తామని ప్రగల్భాలు పలికారని వీటిని ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని అన్నారు.గ్రామ వార్డు సచివాలయంలో సర్వర్లు పనిచేయడం లేదని ఇళ్ల పట్టాలకోసం ప్రజలు అవస్థలు పడుతున్నారని ప్రతి ఒక అర్జీని స్వీకరించి 4 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు.గుమ్మగట్ట మండల రైతు కూలి సంఘం కార్యదర్శి తిప్పేస్వామి మాట్లాడుతూ మండలంలోని కలుగోడు,వెంకటంపల్లి,రంగచేడు,తాళ్లకెరె లో ఇంటి



స్థలాల మంజూరు కోసం అర్జీలు ఇచ్చామని తాశీల్దార్ రజాక్ వలి అందరికీ మంజూరు చేయాలన్నారు. అలాగే మండలంలో ఎరువులు విపరీతంగా కొరత ఉందని వ్యవసాయ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ముగింపు సమయంలో చదమ్ కాంగ్రెస్ మాజీ సర్పంచ్ గారు 20 మందితో సిపిఐ పార్టీలో చేరారు అదేవిధంగా కనేకల్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఉండే రైతు కూలీ సంఘం నాయకులు లక్ష్మన్న తిప్పేస్వామి తో సహా 15 మంది సిపిఐ పార్టీలో చేరారు అదేవిధంగా పట్టణంలోని కృష్ణ సిపిఐ పార్టీలు చేరారు. రంగసముద్రం బొమ్మన్న మరియు ఓబన్నఓబన్న సిపిఐ పార్టీలు చేరారు వీరందరినీ కూడా జిల్లా నాయకులు రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున ఆధ్వర్యంలో ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో%ెజూఅ% తాలూకా

## విద్యలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే

### వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురము, నవంబర్ 28 (అనంత ప్రభ)

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి ను పురస్కరించుకుని అనంతపురం జిల్లాలోని వైయస్సార్ సీపీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నివాళులర్పించారు.

అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ...

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటాలు చేసిన సామాజిక ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. లి

తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి సమాజంలో మార్పులకు శ్రీకారం చుట్టిన ఆధునిక యుగపురుషుడు జ్యోతిరావు పూలే.

స్త్రీలకు విద్య ఎందుకు అని అంటున్న రోజుల్లో స్త్రీల కోసం పాఠశాలను ప్రారంభించి.. వారికి విద్యాబుద్ధులు నేర్పించిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే.



సమాజానికి జ్యోతిరావు పూలే అందించిన సేవలు ఎనలేనివి.

పూలే ఆశయాలను ఆచరణలో పెడుతూ బీసీలను బ్యాక్‌బోన్ క్లాస్‌లుగా గుర్తించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది.

బీసీలకు సామాజిక న్యాయం అందించాలన్న లక్ష్యంతో వైఎస్ జగన్ తన ఐదేళ్ల పాలనలో బీసీలకు పెద్దపీట వేశారు.

కేబినెట్‌లో 17 మంత్రి పదవులను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇవ్వడంతో పాటు బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ప్రతి కులానికి ప్రాతినిథ్యం కల్పించారు.

పూలే ఆశయాల సాధన కోసం వైఎస్ జగన్ హయాంలో విద్యారంగంలో అనేక మార్పులు తెచ్చాం.

జ్యోతిరావు పూలే ఆశయాలకు కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తోంది.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ వైద్య విద్యను దగ్గర చేయాలన్న సదుద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజ్ లను తీసుకువచ్చారు.

నేడు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేసి పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేసే దిశగా అడుగులు వేస్తోంది.

చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుస్తున్నారు.

జ్యోతిరావు పూలే ఆశయాలకు కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తున్న కూటమి ప్రభుత్వం పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటాలు చేస్తూ పూలే ఆశయాలకు అనుగుణంగా ముందుకు పోతాం. 7







## నోటి పూతతో బాధపడుతున్నారా..? ఈ టిప్స్ ఫాలో అయితే త్వరగా తగ్గుతాయ్..!



చాలా మంది నోటి అల్సర్లతో ఇబ్బందిపడుతూ ఉంటారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. శరీరంలో వేడి ఎక్కువ అవ్వడం, అధిక ఒత్తిడికి గురవడం, డీహైడ్రేషన్, నిద్రలేమి, విటమిన్ బి12, సి లోపం, వైరల్, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల కారణంగా నోటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. నోటి [illegible] పూత ప్రాణాంతకం కానప్పటికీ.. వీటి కారణంగా తీవ్రమైన నొప్పి ఉంటుంది. నోటి పూత ఉంటే..కనీసం లిక్విడ్ ఫుడ్ తీసుకోవడానికీ కష్టంగా ఉంటుంది. కొన్ని ఇంటి చిట్కాలతో నోటి పూతను సులభంగా తగ్గించుకోవచ్చు. అవేంటో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.

తేనె..

నోటి ఆల్సర్లను తగ్గించడానికి తేనె ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. నోటి పూత ఉన్నచోట తేనె రాయండి. తేనెలోని యాంటీమైక్రోబియల్ గుణాలు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. తేనెలోని పోషకాలు.. సహజగుణాలు నోటి లోపల తేమ ఉండేలా చేసి, అల్సర్ల వల్ల పొడిబారిన చర్మానికి ఉపశమనాన్ని కలిగిస్తాయి. తేనెలో చిటికెడు పసుపు కలిపి అప్లై చేస్తే.. మీకు మరింత త్వరగా రిజల్ట్స్ వస్తాయి.

కలబంద..

మన చర్మానికి కలబంద వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి మనందరికీ తెలుసు. నోటి పూతను [illegible] కలబంద గుజ్జును వాటిపై అప్లై చేయండి. కలబందలోని యాంటీసెప్టిక్ గుణాలు.. నోటి అల్సర్ల నుంచి త్వరగా ఉపశమనం ఇస్తాయి.

గసగసాలు..

శరీరంలో వేడి పెరిగినా.. నోటి అల్సర్లు వస్తాయి. మన బాడీలో వేడిని తగ్గించడంలో గసగసాలు సహాయపడతాయి. ఒక టేబుల్ స్పూన్ పొడిచేసిన గసగసాలకు, అంతే పరిమాణంలో పంచదారను జతచేసి, సమస్య తగ్గే వరకు రోజూ రెండు లేదా మూడు సార్లు తీసుకుంటే త్వరగా తగ్గుతాయి.


నెయ్యి..

నెయ్యి వాపును తగ్గిస్తుంది, నోటి అల్సర్లతో బాధపడేవారికి.. నెయ్యి గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. మీ వేలితో కొద్దిగా స్వచ్ఛమైన నెయ్యి తీసుకొని అల్సర్‌లపై రాయండి. కొద్దిసేపు అలాగే ఉంచి, ఆ తర్వాత సాధారణ నీటితో మీ నోటిని శుభ్రం చేసుకోండి. రోజుకు ఒక్కసారైనా ఇలా చేస్తే.. మీ త్వరితగతిన ఉపశమనం లభిస్తుంది.

AP 4PG 29 11 2025 SATURDAY qxp_Layout 1 29-11-2025 06:01 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?

కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ. 50 లక్షల నుంచి రూ. 75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్ల 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com